
ఆంధ్రజ్యోతి
7
ANDHRAJYOTHY
ఎన్.టి.ఆర్ జిల్లా వార్తలు
ఆదివారం 26 జనవరి 2025


విద్యుద్దీపకాంతుల్లో కలెక్టరేట్


ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో విద్యుద్దీపకాంతుల్లో త్రివర్ణపతాకాలు




గణమైన ఏర్పాట్లు

గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

త్రివర్ణమయమైన ఇందిరాగాంధీ స్టేడియం

- జెండా ఆవిష్కరణకు హాజరుకానున్న గవర్నర్, సీఎం
- మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకుల రాక
- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న త్రివిధ దళాల కవాతు
- భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు
- ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుద్దీప కాంతులు


బ్రిటీష్‌కాలం నాటి చెక్‌పోస్టు

పోరాటాల పురిటిగడ్డ

- సమరయోధుల ఖిల్లా మన గానుగపాడు
- రజాకార్లకు వెన్నుచూపని ఇక్కడి పోరాటయోధులు
- బ్రిటీష్ వారి చెక్‌పోస్టు భవనంపై జాతీయ జెండా
- వందేమాతర ఉద్యమానికి గుర్తుగా నాటి బావి

8లో

భూమ్..!

ఉమ్మడి కృష్ణాలో భూముల ధరల పెంపు జాబితా రెడీ

ర్యాపిడ్ గ్రోత్ ఏరియాల్లో కనిష్టంగానే పెరుగుదల ● నగరంలో 3 నుంచి 8 శాతంలోపే..

భూముల ధరల పెంపుదలకు సంబంధించి రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు జాబితా సిద్ధం చేశారు. ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలకు సంబంధించి గతంలో పెంచిన ప్రాంతాలతో పాటు పెంచని వాటికీ వేర్వేరుగా ధరలను నిర్దేశించారు. గతంలో అసాధారణంగా పెంచిన ప్రాంతాల్లో ఓ మోస్తరుగా, నాలుగేళ్లుగా భూముల ధరలను అసలు పెంచని, పెద్దగా పెంచని ప్రాంతాల్లో మాత్రంగా భారీగానే పెంపునకు నిర్ణయించారు. నిర్దేశించిన ధరలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చెబుతున్నా, ఈనెల 28న ప్రభుత్వం అనుమతిస్తే ఆ వెంటనే నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది.

- విజయవాడ, ఆంధ్రజ్యోతి

- గ్రేటర్ విలీన గ్రామాల పరిధిలోనూ అంతంతమాత్రమే..
- నాలుగేళ్లుగా అసలు పెరగని ప్రాంతాల్లో 10 శాతం పెంపు
- కంకిపాడు-గుడివాడ మార్గంలో 10 శాతం
- మూడొంతుల మున్సిపాలిటీల్లో 10 శాతం
- నగర పంచాయతీల పరిధిలో 5 శాతం
- ప్రతిపాదనలకు రెండు జిల్లాల జేసీల ఆమోదం
- పెంపుదలపై 28న తుది నిర్ణయం వెలువడే అవకాశం



నగరంలో స్వల్ప పెరుగుదల

ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఉన్న భూములకు ప్రతిపాదించిన ధరలన్నింటికీ ఇప్పటికే రెండు జిల్లాల జాయింట్ కలెక్టర్ల ఆమోదం లభించింది. ఎన్టీఆర్ జిల్లాలో ప్రధానమైన విజయవాడ నగరంలో చాలా తక్కువగా భూముల ధరల పెంపునకు ప్రతిపాదించారు. బందరు రోడ్డులో గజం రూ.1.05 లక్ష, ఏలూరు రోడ్డులో గజం రూ.లక్ష మేర ఇప్పటికే ఉంది. మార్కెట్ ధరలతో సమానంగా రిజిస్ట్రేషన్లు పెరిగిపోయాయి. ఈ కారణంగా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు నగరంలో కనిష్టంగా 3 శాతం నుంచి గరిష్టంగా 8 శాతంలోపు మాత్రమే భూముల ధరలను పెంచారు. బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు పరిధిలో 8 శాతం పెంపుదల చేపట్టారు. బీసెంట్ రోడ్డు, ఆ సమీప వాణిజ్య కూడలి ప్రాంతాల్లో 5 శాతం మేర పెంచారు. పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాల్లో 3 నుంచి 5 శాతం మేర పెంపుదల చేశారు. తూర్పు నియోజకవర్గంలో ఒక్క బందరు రోడ్డు తప్ప.. ఆటోనగర్ గేట్ నుంచి బెంజిసర్కిల్ వరకు కూడా 5-7 శాతం పెరుగుదలే చూపించారు. బందరు రోడ్డుకు రెండువైపులా కాలనీల పరిధిలో మాత్రం 4-6 శాతం మేర పెంచారు.

గ్రేటర్ విలీన గ్రామాల్లోనూ నామమాత్రంగానే..

గ్రేటర్ విజయవాడ విలీన ప్రతిపాదిత ప్రాంతాల్లో అసాధారణంగా ధరలు పెరుగుతాయనుకున్నప్పటికీ.. ఆ స్థాయిలో ఏమీ జరగలేదు. విజయవాడ పశ్చిమ బైపాస్, ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనల నేపథ్యంలో భారీగా ధరలు పెరిగే అవకాశం ఉందనుకున్నారు. కానీ, అలా జరగలేదు. గ్రేటర్ విజయవాడ విలీన ప్రతిపాదిత ప్రాంతాల్లో కానూరు శరవేగంగా విస్తరిస్తున్న ప్రాంతం. ఇక్కడి నుంచి పెనమలూరు, కంకిపాడు వరకు కూడా విస్తరణ జరుగుతోంది. ఇలాంటపుడు అనూహ్యంగా ధరలు పెంచుతారని భావించినా అలా జరగలేదు. అభివృద్ధి తారస్థాయిలో జరుగుతున్నా.. భూముల ధరలు విజయవాడతో పోల్చుకుంటే తక్కువే. ఈసారి కానూరు నుంచి పెనమలూరు వరకు భూముల ధరలు భారీగా పెంచే అవకాశం ఉందని భావించినా కేవలం 5 నుంచి 10 శాతం వరకే పెంపుదల చూపించారు. వైసీపీ హయాంలో గ్రేటర్ విలీన ప్రతిపాదిత ప్రాంతాలైన రామవరప్పాడు, ప్రసాదంపాడు, నిడమానూరు, గూడవల్లి, గన్నవరం, చిన అవుటపల్లి, బీబీగూడెం, కొండపావులూరు, ముస్తాబాద, సూరంపల్లి, వెదురుపావులూరు, నున్న, జక్కంపూడి, అంబాపురం, గొల్లపూడి వంటి ప్రాంతాల్లో 30 శాతం మేర పెంచారు. విజయవాడ వెస్ట్ బైపాస్‌ను దృష్టిలో ఉంచుకుని ఇలా చేశారు. ఇటీవల ఈ ప్రాంతాలకు పునర్వైభవం వచ్చింది. నున్న, జక్కంపూడి, నైనవరం వంటి ప్రాంతాల్లో ఎకరం రూ.5 కోట్లు పలుకుతోంది. మిగిలిన ప్రాంతాల్లో రూ.3 కోట్ల పైచిలుకు ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో భూముల ధరలు పెరుగుతాయని భావించినా పెద్దగా పెంపుదల చేపట్టలేదు. కేవలం ఐదు శాతానికే పరిమితమయ్యారు.

గుడివాడ-కంకిపాడు మార్గంలో 10 శాతం

గుడివాడ-కంకిపాడు మార్గాన్ని త్వరలో ఎన్‌హెచ్‌కు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మార్గాన్ని గ్రీన్‌ఫీల్డ్ హైవేగా అభివృద్ధి చేయటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీంతో ఈ ప్రాంతంలో మాత్రం 10 శాత మేర భూముల ధరలు పెంచారు.

5 నుంచి 10 శాతం మేరకు..

సీఆర్‌డీఏ ప్రాంతాలైన మైలవరం, కొండపల్లి, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లోనూ పెంపు పెద్దగా చేపట్టలేదు. కేవలం 5 శాతం మాత్రమే ప్రతిపాదించారు. రెండు జిల్లాల్లోని పట్టణ ప్రాంతాలు, తాడిగడప, కొండపల్లి వంటి మున్సిపాలిటీల్లో మినహా మిగిలిన వాటిలో 10 శాతం మేర భూముల ధరలు పెంచారు. నగర పంచాయతీల పరిధిలో 5 శాతం మాత్రమే పెరిగింది. అయితే, ఈ ధరలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తాయా అనే విషయంపై స్పష్టత లేదు. ఈనెల 28న రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో సమావేశం జరగనుంది. ఆరోజు ప్రభుత్వం ఆమోదిస్తేనే దీనికి సంబంధించి నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

కలెక్టర్ లక్ష్మీశకు అవార్డు



కలెక్టర్ లక్ష్మీశకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు-2024 లభించింది. నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతులమీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో ఆయనకు ఈ అవార్డు లభించింది. లక్ష్మీశను రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు అభినందించారు.

- కృష్ణలంక, ఆంధ్రజ్యోతి

బుక్ కీపర్లతో అసభ్య నృత్యాలు

మైలవరం 'వెలుగు' ఉద్యోగి చీకటి వ్యవహారాలు

- బుక్ కీపర్ల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు
- డిసెంబరు 31న కార్యాలయానికి పిలిపించి డ్యాన్సులు
- అసభ్యంగా చేయాలంటూ బుక్ కీపర్లపై ఒత్తిడి
- సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

8లో

తనయుడి బాటలో తల్లి

గంజాయి కేసుల్లో కీలకంగా మారిన ఫాతిమా

- ఇప్పటికే పలు కేసుల్లో నెల్లూరు జైల్లో తనయుడు
- అతని స్నేహితుల ద్వారా ప్రస్తుతం ఫాతిమా వ్యాపారం
- అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : కొడుకులు తండ్రి వారసత్వాన్ని అందుకుంటారు. కూతుళ్లు తల్లి గుణగణాలను వంటపట్టించుకుంటారు. ఈ తల్లి మాత్రం కుమారుడి నేరతత్వాన్ని అందుకుంది. కొడుకు పలు కేసుల్లో కటకటాలు లెక్కపెడుతుంటే, తల్లి మాత్రం అతడి గంజాయి వ్యాపారాన్ని వారసత్వంగా అందుకుంది. దీనిపై నిఘా పెట్టిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆమెకు సంకెళ్లు వేశారు. వివరాల్లోకి వెళితే..

మురళీనగర్‌కు చెందిన షేక్ ఫాతిమా కుమారుడు నాగూర్ బాషా రౌడీషీటర్. విశాఖ జిల్లాలోని మన్యం నుంచి గంజాయిని తీసుకొచ్చి నగరంలోని విద్యార్థులకు గ్రాముల లెక్కన విక్రయించేవాడు. పలుమార్లు పోలీసులు హెచ్చరించినా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. కేసులు నమోదు చేసి జైలుకు పంపినా.. విడుదలైన తర్వాత మళ్లీ గంజాయి తెచ్చేవాడు. దీంతో పోలీసులు అతడిపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి జైలుకు పంపారు. ప్రస్తుతం నాగూర్‌బాషా నెల్లూరులోని జైల్లో ఉన్నాడు. ఇతను బ్లేడ్‌బ్యాచ్, రౌడీషీటర్ తుమ్మల మనోజ్ అలియాస్ 'మన' గ్యాంగ్‌లో పనిచేసేవాడు. తరచూ మనోజ్ ఇంటికి వెళ్తుండేవాడు. ఈ క్రమంలో అతడి చెల్లెలు హేమను నాగూర్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. నాగూర్ గంజాయి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బుతో తల్లి, భార్య అవసరాలు తీర్చేవాడు. పోలీసులు అతడిని జైలుకు పంపాక భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. ఆ తర్వాత కుటుంబం గడవడానికి ఇబ్బందిగా మారడంతో నాగూర్ తల్లి ఫాతిమా కొడుకు నడిచిన బాటనే ఆదాయ మార్గంగా మార్చుకుంది.

స్నేహితులను చేరదీసి..

నాగూర్‌కు నగరంలో స్నేహితులు బాగా ఉన్నారు. అతడు చేసే నేరాలు, గంజాయి రవాణాలో వారి సహకారం ఉండేది. దీనిని గుర్తించిన ఫాతిమా కొడుకు స్నేహితులను ఇంటికి రప్పించుకుని ఒక్కొక్కరిని ఒక్కోసారి నెల్లూరు జైలుకు పంపేది. అక్కడ నాగూర్‌తో ములాఖత్ తీసుకుని మాట్లాడించేది. నాగూర్ గంజాయిని ఎక్కడి నుంచి, ఎవరెవరి ద్వారా కొనుగోలు చేస్తున్నాడన్న వివరాలు చెప్పించుకునేది. వాటి ప్రకారం స్నేహితులను విడతలవారీగా ఒడిశా సరిహద్దులకు పంపుతోంది. అక్కడి నుంచి బైకులపై గంజాయిని ఇంటికి రప్పించుకుంటోంది. ఈ గంజాయిని గ్రాముల లెక్కన ఇంట్లోనే ప్యాకెట్లుగా మార్చి నాగూర్ స్నేహితుల ద్వారా అమ్మకాలు చేస్తోంది. 20 గ్రాముల గంజాయిని రూ.500కు విక్రయిస్తోంది. ఈ సమాచారం తెలుసుకుని పోలీసులు ఫాతిమాను పలుమార్లు స్టేషన్‌కు పిలిపించి హెచ్చరించారు. తాను మారిన మనిషినని నిరూపించుకుంటానని చెప్పి ఇంటికి వెళ్లిన ఫాతిమా పాత పద్ధతిలోనే నడవడం మొదలుపెట్టింది. కొడుకు స్నేహితులను ఒడిశాకు పంపుతూనే ఉంది. గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేయించి విజయవాడలో ఎక్కువ మొత్తానికి అమ్ముతోంది. ఈ విషయం తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఫాతిమాను అరెస్టు చేశారు. ఆమెపై గుణదల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఫాతిమా పైనా పీడీ యాక్ట్‌ను ప్రయోగించే యోచనలో ఉన్నారు.

బాలకృష్ణానందం

పద్మభూషణ్‌పై సర్వత్రా హర్షం

నిమ్మకూరులో ఆనందోత్సాహాలు ▸ బాలయ్య చిత్రపటానికి క్షీరాభిషేకం


నిమ్మకూరులో బాలకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

మచిలీపట్నం టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : సినీ నటుడు, నిర్మాత, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బాలకృష్ణకు పామర్రు మండలం నిమ్మకూరు గ్రామంతో విడదీయ రాని సంబంధం ఉంది. ఆయన తండ్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు నిమ్మకూరులోనే జన్మించారు. దీంతో బాలకృష్ణ తరచూ ఇక్కడకు వస్తుంటారు. ఇక్కడున్న వారి బంధువులు, స్నేహితులు ఆయన్ను అక్కున చేర్చుకుంటారు. ఆయన అభిమాన సంఘ ప్రతినిధులు కూడా ఇక్కడున్నారు. బాలకృష్ణ నటించిన 'పాండురంగడు' సినిమా ప్రీరిలీజ్ వేడుక మచిలీపట్నంలోనే జరిగింది. బసవ తారకం కేన్సర్ ఆసుపత్రి నిర్వహణలో బాలకృష్ణ చూపుతున్న సేవా దృక్పథం ఎనలేనిది. మచిలీపట్నానికి చెందిన ప్రముఖ కేన్సర్ స్పెషలిస్టు నోరి దత్తాత్రేయుడు ఈ ఆసుపత్రి నిర్వహణకు చూపిన చొరవ అందరికీ తెలిసిందే. కాగా, బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రకటించడంపై మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా హర్షం వ్యక్తం చేశారు. నిమ్మకూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం రాత్రి బాలకృష్ణ చిత్రపటానికి కుమార్‌రాజా క్షీరాభిషేకం చేశారు.



● ఓటర్ల ర్యాలీ

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం నగరంలో శనివారం ఘనంగా జరిగింది. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు. కాగా, అంతకుముందు నగరంలో ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు తదితరులు పాల్గొన్నారు.



విమానాశ్రయంలో లోకేశ్‌కు ఘనస్వాగతం

8లో

నగరంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు

నాటి నైజాం పరిపాలనలో పోరాటాల స్ఫూర్తిగా ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక రాష్ట్రమిది. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి, గవర్నర్లు కూడా పనిచేశారు. మరి ఇప్పుడు ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లాలో అంతర్భాగంగా ఉన్న ఒక కుగ్రామం గానుగపాడు. పోరాటాలకు పురిటిగడ్డగా పేరుగాంచిన చారిత్రక గ్రామం. తిరువూరు నియోజకవర్గంలోని గానుగపాడుకు చరిత్రపుటల్లో సుస్థిర స్థానం ఉంది. నాటి రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం సాగించడంతో పాటుగా, సారా వ్యతిరేక ఉద్యమానికి ఈ గ్రామం కేంద్ర బిందువుగా మారింది. నేటికీ ఆ గ్రామంలో బ్రిటీషు వారు నిర్మించిన ఠానా శిథిలం కాగా, గ్రామం నడిబొడ్డున నిర్మించిన చెక్‌పోస్టు నాటి చరిత్రకు సాక్షీభూతంలా నిలుస్తోంది.

- గానుగపాడు (తిరువూరు), ఆంధ్రజ్యోతి





చరిత్రను గుర్తుచేస్తున్న గ్రామ పెద్దలు



పోరాటాల పురిటిగడ్డ..!

సమరయోధుల ఖిల్లాగా గానుగపాడుకు చరిత్రపుటల్లో సుస్థిరస్థానం

- రజాకార్లపై వెన్నుచూపని పోరాట యోధులు
- పల్లెర్లమూడి గ్రామంలో ఆయుధాల తయారీ
- బ్రిటిషు పాలకులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు భవనంపై జాతీయ జెండా
- వందేమాతర ఉద్యమానికి గుర్తుగా నాటి బావి

రజాకార్లపై పోరాటంలో నాటి సమరయోధులు వారికి వ్యతిరేకంగా గానుగపాడు రిపబ్లిక్ కమిటీ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ నేత టీ హయగ్రీవాచారి, గవర్నర్‌గా బి.సత్యనారాయణ, మరి కొంతమంది మంత్రులు నియమించుకుని ఏకంగా ప్రత్యేక ప్రభుత్వం ఏర్పాటు చేసి పాలనసాగించారు. అనంతర కాలంలో కొన్నాళ్లపాటు ఈ చెక్‌పోస్టు భవనంలో అంగన్‌వాడీ కేంద్రం, తదుపరి వీఆర్వో కార్యాలయంగా వినియోగించారు. ప్రస్తుతం ఈ భవనం చెట్లతో నిండి దర్శనమిస్తుంది. నాటి సమరయోధులు ఒకొక్కరుగా తనువుచాలించగా, వారి కుటుంబ సభ్యులు, స్వాతంత్ర్యదినోత్సవం, రిపబ్లిక్ వేడుకల సందర్భంలో తమ గ్రామంలో జరిగిన నాటి స్మృతుల్ని గుర్తు చేసుకుంటుంటారు. కాలక్రమంలో ఈ గ్రామం తిరువూరు మండలంలో చేరింది.

గతంలో తెలంగాణ గ్రామం 1945 నుంచి 1952 వరకు జరిగిన రజాకార్ల ఉద్యమానికి తిరువూరు తాలుకా ప్రజలకు పూర్తి సహకారాన్ని అందించిందీ గ్రామం. మొదట్లో ఈ గ్రామం వరంగల్ జిల్లా మధిర తాలుకాలో ఉండేది. తిరువూరు తాలుకాలో దిగుబడి అయిన ధాన్యం, ఇతర వస్తువులు తరలించాలంటే గానుగపాడులోని చెక్‌పోస్టు దగ్గర పన్నులు వసూళ్లు చేసేవారు. అంతేకాక గ్రామంలో కొనసాగిస్తున్న నాటి పాలకులకు వ్యతిరేకంగా గ్రామస్థులతో కలిసి తెలంగాణ కాంగ్రెస్ నేత బేతు కేశవరెడ్డి అధ్యక్షతన గానుగపాడు రిపబ్లిక్ కమిటీని ఎన్నుకొని, రజాకార్లకు వ్యతిరేకంగా పాలన సాగించడంతో పాటు, బ్రిటీషు పాలకులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు భవనంపై జాతీయ జెండాను ఎగురవేశారు.

పల్లెర్లమూడిలో ఆయుధాల తయారీ

గానుగపాడు రిపబ్లిక్ పాలకులు ప్రత్యర్థుల్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పోరాటపంథానే ఎంచుకున్నారు. తిరువూరుకు చెందిన గుండిమేడ లక్ష్మీనారాయణ. పసుపులేటి వీరయ్యతో పల్లెర్లమూడి (ప్రస్తుతం జి.కొత్తూరు శివారు)ను తీసుకొచ్చి ఆయుధాలు తయారు చేయించుకున్నారు. వీటి తయారీకి సికింద్రాబాద్ నుంచి నూర్ నరసింహాను పిలిపించారు. రజాకార్ల ఉద్యమం ప్రారంభమైన కొద్దిరోజులకే గానుగపాడు గ్రామానికి చెందిన వనం కృష్ణమూర్తి నాయకత్వంలో పోలిశెట్టిపాడుకు చెందిన కోటేరు రామచంద్రారెడ్డి, అత్తునూరి బాలిరెడ్డి తదితరులు గానుగపాడు ఠానాపై జాతీయజెండా ఎగురవేసి సంచలం సృష్టించారు.

వందేమాతర ఉద్యమం గుర్తుగా బావి

వందేమాతరం ఉద్యమస్ఫూర్తిగా 1905లో గ్రామం నడిబొడ్డున (బ్రిటీషు చెక్‌పోస్టుకు ఎదురుగా) గ్రామస్థులు బావి తవ్వించారు. మొదట మోటబావిగా తవ్వించగా, కాలక్రమంలో బావి చుట్టూ రక్షణగా గోడకట్టి నీరు తోడుకునేందుకు గిలకలు ఏర్పాటు చేశారు. సుదీర్ఘకాలం గ్రామస్థుల దాహార్తిని తీర్చింది. కాలక్రమంలో బోర్లు రావడంతో, ఈ బావి నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం బావిని సగం వరకు పూడ్చివేశారు.

ఆహ్లాదకరమైన వాతావరణం

గ్రామం చుట్టూ వాగులు, కొండలతో, మూడువైపుల రవాణా సౌకర్యంతో ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఒకప్పుడు ఈ గ్రామంలో ఫ్లోరైడ్ నీటితో గ్రామస్థులు ఇబ్బందులు పడగా, ప్రస్తుతం సమీపంలోని కట్టలేరు నుంచి తాగునీటి సరఫరా పుష్కలంగా జరుగుతోంది. గానుగపాడుతో కలిపి, జి.కొత్తూరు, చౌటపల్లి, చిక్కుళ్లగూడెం. పల్లెర్లమూడి.టేకులపల్లి గ్రామాలను గ్రీన్‌సీటీస్‌గా ఈ ప్రాంత వాసులు పిలుస్తుంటారు.



మంత్రి నారా లోకేశ్‌కు స్వాగతం పలికి తోడ్కొని వస్తున్న ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే యార్లగడ్డ

మంత్రి లోకేశ్‌కు ఘనస్వాగతం

గన్నవరం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): దావోస్ పర్యటనను ముగించుకుని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. శనివారం తెల్లవారుజామున ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు వర్లకుమార్ రాజా, భాష్యం ప్రవీణ్, అబ్దుల్ నజీర్, పీతల సుజాత, డూండీ రాకేష్, రవి నాయుడు, నాదెండ్ల బ్రహ్మం, కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పూలబొకేలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన లోకేశ్ ఉండవల్లి వెళ్లారు.



మంత్రి నారాయణకు వినతిపత్రం ఇస్తున్న తాతయ్య, పక్కన చైర్మన్ రాఘవేంద్ర తదితరులు

మున్సిపాల్టీకి ప్రత్యేక నిధులివ్వండి

- మునిసిపల్ మంత్రిని కోరిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జగ్గయ్యపేట పురపాలకసంఘంలో ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పురపాలక శాఖ మంత్రి పీ నారాయణను శనివారం ఆయన నివాసంలో కలిసి కోరారు. చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పలువురు కౌన్సిలర్లు, టీడీపీ నేతలతో కలిసిన తాతయ్య 5 దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన పైపులైను మార్చేందుకు రూ.60 కోట్లు మంజూరైనా పనులు జరగటం లేదని, 90 శాతం పూర్తయిన టిడ్కో గృహాల్లో సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని, గత ఏడాది ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు, డ్రైన్ల మరమ్మతులు, పునరుద్ధరణకు రూ.14 కోట్లు మంజూరు చేయాలని కోరారు.

రాజధాని స్థాయిలో అభివృద్ధి: మంత్రి హామీ

సమస్యలను సానుకూలంగా విన్న మంత్రి నారాయణ వచ్చేవారంలో అధికారుల బృందాన్ని సమస్యల అధ్యయనానికి పంపుతానని, వారిచ్చే నివేదికల ఆధారంగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సీఆర్డీఏ పరిధిలోని జగ్గయ్యపేటను రాజధానిస్థాయిలో ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కౌన్సిలర్లు పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకటి, దువ్వల రామకృష్ణ, వేదులాపురి సైదా, నోముల రఘు, తాతయ్యతో పాటు ఉన్నారు.

ఆల్ఫా ఎడ్యుకేర్ కన్సల్టెన్సీపై చర్యలు తీసుకోవాలి

ధర్నాచౌక్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆల్ఫా ఎడ్యుకేర్ అనే కన్సల్టెన్సీ సంస్థ వల్ల ఎంబీబీఎస్ చదివేందుకు విదేశానికి వెళ్లిన తమ పిల్లల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని విద్యార్థుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడారు. కోట కరుణకుమార్ మాట్లాడుతూ ఎంబీబీఎస్ కోర్సు కోసం తమ కుమారుని జార్జియా పంపించేందుకు కొందరు మధ్యవర్తుల ద్వారా ఆల్ఫా ఎడ్యుకేర్ అనే కన్సెల్టెన్సీని సంప్రదించామన్నారు. తమ కుమారుడితో పాటు మరో ఆరుగురిని జార్జియ పంపించారన్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.20 లక్షలు వసూలు చేశారన్నారు. జార్జియాలోని వర్శిటీకి సంస్థ ఫీజులు చెల్లించకపోవడంతో వారు తమ పిల్లలను వర్సిటీ నుంచి వెళ్లిపోవాలని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌లోనూ భోజనం పెట్టడం లేదన్నారు. దీనిపై డిసెంబర్ 15న పటమట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ప్రజా అధికార పార్టీ అధ్యక్షుడు మూలింటి సుదర్శన్ పాల్గొన్నారు.



నగరంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు

నగరంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు

విజయవాడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం నిర్వహించే గణతంత్ర వేడుకల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నట్టు సీపీ రాజశేఖరబాబు తెలిపారు. వాహనదారులు ఈ మార్పులను గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు.

- ఉదయం 7 గంటల నుంచి కంట్రోల్ రూమ్ - బెంజ్ సర్కిల్ వైపునకు ఎలాంటి వాహనాలను అనుమతించరు. ఈ వాహనాలను ఆర్టీసీ వై జంక్షన్ నుంచి ఏలూరు రోడ్డు, స్వర్ణ ప్యాలస్, దీప్తి సెంటర్ చుట్టుగుంట, పడవలరేవు, గుణదల, రామవరప్పాడు రింగ్ మీదుగా బెంజ్ సర్కిల్‌కు మళ్లిస్తారు.
- ఆర్టీసీ వై జంక్షన్ నుంచి బందర్‌లాకులు, రామవయ్య పార్క్, పాత ఫైర్ స్టేషన్ రోడ్, అమెరికన్ హాస్పిటల్, మసీద్ రోడ్, నేతాజీ బ్రిడ్జి, గీతానగర్, స్క్యూబ్రిడి మీదుగా బెంజ్ సర్కిల్‌కు పంపుతారారు.
- బెంజ్ సర్కిల్ - ఎంజీ రోడ్డులోకి వెళ్లే వాహనాలను ఫకీర్‌గూడెం, స్క్యూబ్రిడ్జి, నేతాజీ బ్రిడ్జి, బస్టాండ్‌కి మళ్లిస్తారు.
- రెడ్ సర్కిల్ - ఆర్టీఏ జంక్షన్, శిఖామణి సెంటర్ - వెటర్నరీ జంక్షన్ వరకు ఎలాంటి ట్రాఫిక్‌ను అనుమతించరు.
- బెంజ్ సర్కిల్ - డీసీపీ బంగ్లా కూడలి వరకు (ఎంజీ రోడ్డు) ఉదయం 7-12 గంటల మధ్య ఆహ్వానితులను మాత్రమే అనుమతిస్తారు.
- ఆర్టీసీ వై జంక్షన్ నుంచి బెంజ్‌సర్కిల్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఏలూరు రోడ్డు, రామవరప్పాడు రింగ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపునకు వెళ్లాలి.
- ఏఏ పాసులున్నవారు 3వ నంబరు గేటు నుంచి లోపలకు ప్రవేశించి వాహనాలను నిర్దేశించిన ప్రదేశంలో పార్క్ చేసుకోవాలి.
- ఏ1 పాసులున్నవారు మీ సేవ వద్ద ఉన్న 4వ నంబరు గేటు నుంచి ప్రవేశించి, హ్యాండ్‌బాల్ గ్రౌండ్‌లో వాహనాలు నిలుపుకోవాలి.
- బీ1 పాసు కలిగిన వారు, పురస్కార గ్రహీతలు, వారి కుటుంబ సభ్యులు 6వ నంబరు గేటు నుంచి ప్రవేశించి ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో గానీ, స్టేడియం ఎదురుగా ఉన్న ఏఆర్ గ్రౌండ్‌లో వాహనాలను నిలుపుకోవాలి.
- మీడియా ప్రతినిధులు తప్పనిసరిగా ఫొటో అక్రిడేషన్ కార్డును ధరించాలి. అఖిల భారత సర్వీసు, మీడియా ప్రతినిధులను రెండో నంబరు గేటు నుంచి లోపలకు అనుమతిస్తారు.
- విజయవాడ, నున్న, అజిత్‌సింగ్ నగర్, సత్యానారాయణపురం, మాచవరం వైపు నుంచి వచ్చే పాఠశాల బస్సులు సీతారామపురం సిగ్నల్ జంక్షన్ నుంచి రెడ్ సర్కిల్ వరకు వచ్చి బిషప్ అజరయ్య స్కూల్ గ్రౌండ్, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో గానీ పార్క్ చేయాలి.
- పటమట వైపు నుంచి వచ్చు బస్సులు బెంజ్‌సర్కిల్, బందరు రోడ్డు మీదుగా వెటర్నరీ జంక్షన్ వరకు చేరకుని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో పార్క్ చేయాలి.



ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఎస్ విజయానంద్, చిత్రంలో మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ, కలెక్టర్ లక్ష్మీశ

దేశ భవిష్యత్తుకు ఓటే ఆయుధం

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్
- ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

విజయవాడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): దేశ భవిష్యత్తుకు ఓటే ఆయుధమని, ప్రజాస్వామ్య వ్యవస్థలో భారత ఎన్నికల సంఘం పాత్ర విశిష్టమైనదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. దేశ ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి ఓటు హక్కు వినియోగం ముఖ్యమని, దేశ పౌరుడిగా ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎస్ విజయానంద్ అందరి చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలనే ఓటర్ల ఉత్సాహం ఆరోగ్యకర ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమని సీఎస్ అన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఏర్పాటైన జనవరి 25న.. 2011 నుంచి ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నట్టు తెలిపారు. 'నథింగ్ లైక్ ఓటింగ్... ఐ ఓట్ ఫర్ ష్యూర్ ' అనే థీమ్‌తో ఈ ఏడాది ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకొంటున్నట్లు వివరించారు.

ప్రజాచైతన్య స్ఫూర్తిని ఏ శక్తీ అడ్డుకోలేదు: నిమ్మగడ్డ

గౌరవ అతిథిగా హాజరైన మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా చైతన్య స్ఫూర్తి ముందు ఏ నిరంకుశ శక్తి కూడా మార్పును అడ్డుకోలేదని, ప్రభుత్వం తప్పు చేస్తున్నప్పుడు స్పందించాలని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకునే విషయంలో అవరోధాలు ఎప్పుడూ వస్తాయని, వాటిని సమర్థంగా ఎదుర్కోవాల్సిందేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు వివిధ శాఖలకు చెందిన దాదాపు 158 మందికి బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డులు- 2024 అందజేశారు.

త్వరలోనే టిడ్కో గృహప్రవేశాలు

- టిడ్కో రాష్ట్ర చైర్మన్ వేములపల్లి అజయ్‌కుమార్
- జక్కంపూడిలో ఇళ్ల పరిశీలన.. గత ప్రభుత్వంపై ఆగ్రహం

విజయవాడ రూరల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పేద, మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి ఆశలు అడియాశలు అయ్యాయని, ఎన్డీయే ప్రభుత్వం తిరిగి టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించి పేదల సొంత ఇంటి కలను నిజం చేస్తుందని టిడ్కో రాష్ట్ర చైర్మన్ వేములపల్లి అజేయ్‌కుమార్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామంలోని టిడ్కో ఇళ్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వేములపల్లి అజేయ్‌కుమార్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం టిడ్కో ఇళ్ల విషయంలో వివక్ష చూపి నిర్మాణాలను తుది దశలో నిలిపివేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల టిడ్కో ఇళ్లపై సమీక్ష జరిపిన సీఎం చంద్రబాబు రూ.4500 కోట్ల హడ్కో రుణం మంజూరు చేయించారన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి కొన్ని ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగిస్తామని అలాగే ఏడాదిలో పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించకుండా జగన్ ప్రభుత్వం బ్యాంకు నుంచి రుణాలు తెచ్చిందని రూ.150 కోట్లు బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయించినట్టు తెలిపారు. అలాగే టిడ్కో ఇళ్ల నిర్మాణం కోసం రైతుల నుంచి పలుచోట్ల భూములు సేకరించామని, రైతులకు డబ్బులివ్వకుండా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం వేధింపులకు గురి చేసిందని త్వరలోనే వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కూటమి నేతలు అమ్మిశెట్టి వాసు, అక్కల గాంధీ, బొలిశెట్టి వంశీ పాల్గొన్నారు.



జక్కంపూడిలోని ఇళ్లను పరిశీలిస్తున్న టిడ్కో చైర్మన్ వేములపల్లి అజయ్‌కుమార్

బుక్ కీపర్లతో అసభ్య నృత్యాలు

- మైలవరం 'వెలుగు' ఉద్యోగి చీకటి వ్యవహారాలు
- బుక్ కీపర్ల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు
- డిసెంబరు 31న కార్యాలయానికి పిలిపించి డ్యాన్సులు
- అసభ్యంగా చేయాలంటూ బుక్ కీపర్లపై ఒత్తిడి
- సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

మైలవరం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మైలవరం వెలుగు కార్యాలయంలోని ఓ ఉద్యోగి చీకటి బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. బుక్ కీపర్ల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు చేయడం, ఇవ్వని వారిని వేధించడం ఆయనకు పరిపాటిగా మారింది. తాజాగా మరింత బరితెగించి బుక్ కీపర్లపై తీవ్రస్థాయిలో ఒత్తిడిచేసి అసభ్యకర స్థితిలో నృత్యాలు చేయించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. డిసెంబరు 31న మైలవరం వెలుగు కార్యాలయంలో సమావేశం ఉందని సదరు ఉద్యోగి 30 మంది బుక్ కీపర్లను పిలిపించాడు. సంతకాలు చేయించకుండా అక్కడే ఉంచి మధ్యాహ్నం 12 గంటల తర్వాత న్యూ ఇయర్ సందర్భంగా పాటలు పాడాలని, నాట్యాలు చేయాలని హుకుం జారీ చేశాడు. అతడి ఒత్తిడి భరించలేక కొందరు బుక్ కీపర్లు డ్యాన్సులు చేశారు. మరింత రెచ్చిపోయి డ్యాన్సులు చేయాలని అసభ్యకరంగా ప్రవర్తిస్తూ నేత్రానందం పొందాడు. కార్యాలయంలో న్యూ ఇయర్ కేక్ కటింగ్ వరకు సరే కానీ, అసాంఘిక కార్యక్రమాలు ఏమిటని కొందరు బుక్ కీపర్లు ప్రశ్నించగా, వారిపై వేధింపులు మొదలుపెట్టాడు. ఈయన ఆగడాలు భరించలేని కొందరు బుక్ కీపర్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఆ ఉద్యోగి బాగోతం బయటపడింది. ఏళ్ల తరబడి ఇదే ఉద్యోగంలో పాతుకుపోయిన ఈయన చేస్తున్న అరాచకాలకు అంతు లేకుండాపోయింది. గతంలో ఇబ్రహీంపట్నంలో పనిచేసిన సమయంలోనూ ఈయనపై అనేక ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులంటే ఏమాత్రం భయంలేని ఈ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని పలువురు బుక్ కీపర్లు వేడుకుంటున్నారు.

న్యాయస్థానాల్లో రాజకీయ జోక్యం వద్దు

ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్

విజయవాడ లీగల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఇటీవలలో ఎవరు అసలు ఎవరు నకిలీనో అర్థం కావటం లేదని, న్యాయస్థానాల్లో నకిలీ న్యాయవాదుల హవా ఎక్కువ అయిందని, రాజకీయ జోక్యం పెరిగిందని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి, బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్‌కుమార్ అన్నారు. అసోసియేషన్ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం మినర్వా హోటల్ భవనంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ విశాఖపట్నం కేంద్రంగా హైకోర్టు బెంచ్ ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆర్థికంగా వెనుకబడిన యువ న్యాయవాదులకు ఇస్తున్న గౌరవ వేతనం లా నేస్తం పథకాన్ని కొనసాగించాలని, ఆర్థిక అవసరాలకు బ్యాంకుల్లో అప్పులకు బదులు న్యాయస్థానంలోనే పరస్పర సహకార బ్యాంకుల ఏర్పాటు చేయాలన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో సీసీ కెమెరాలు, ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేయాలని కూటమి ప్రభుత్వానిక చలసాని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు వి.చంద్రశేఖర్ రెడ్డి, జె.నర్సింహారావు మాట్లాడుతూ పౌరహక్కుల కోసం పోరాడేవారిపైన నిర్బంధాలు విధించడం హేయమైన చర్యని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బార్ అసోసియేషన్లకు జరిగే ఎన్నికల్లో ఐఏఎల్ తరపున ప్రాతినిధ్యం ఉండాలని సూచించారు. జూనియర్ న్యాయవాదులకు తర్ఫీదు ఇవ్వాలని కోరారు. సంఘ ప్రతినిధులు ఎం.ఎ.షరీఫ్, కుమారి నంద పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని

నగరానికి 'రాచరికం'

లబ్బీపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాచరికం చిత్ర యూనిట్ శనివారం నగరంలో సందడి చేసింది. ఈ నెల 31న సినిమా విడుదల సందర్భంగా చిత్ర యూనిట్ మొగల్రాజపురంలోని ఒక హోటల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. చిత్ర హీరో విజయ్ శేఖర్ మాట్లాడుతూ రాయలసీమ నేపథ్యంలో ఈ రాచరికం చిత్రాన్ని నిర్మించామని, ప్రముఖ హీరో వరుణ్ సందేశ్ విలన్ పాత్రలో నటిస్తున్నారని, అప్సర రాణి నటన తెలుగు ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందన్నారు. దుర్గమ్మ దర్శనానంతరం సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ప్రారంభించామని, ఈ నెల 31న విడుదల కానున్న సినిమాను ఆదరించాలని కోరారు. దర్శకుడు సురేష్ లంకలపల్లి, హీరోయిన్ అప్సర రాణి, నిర్మాతలు ఈశ్వర్, చాణిక్య పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140,149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 490

సమాజానికి సోషల్ ఇంజనీర్స్ న్యాయవాదులే

విజయవాడ లీగల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా న్యాయవాదులతో కూడా పోలీసు వ్యవస్థ స్నేహభా వంతో మెలగాలని బెజవాడ బార్ అధ్యక్షుడు కె.చంద్ర మౌళి, ప్రధాన కార్యదర్శి, కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అరిగెల శివరాంప్రసాద్ (రాజా) డీజీపీ ద్వారకా తిరుమలరావును కోరారు. ఆయన కార్యాలయంలో శనివారం కలిసి డీజీపీని సత్కరించారు. ఈ సందర్భంగా సమాజానికి సోషల్ ఇంజనీర్స్ అయిన న్యాయవాదుల సేవలను సమాజానికి ఉపయోగపడే విధంగా సమానత్వంతో శాంతిభద్రతలను చూడాలని డీజీపీకి విన్నవించారు.



అవగాహన ర్యాలీలో పాల్గొన్న స్టెల్లా కళాశాల విద్యార్థులు



ఎస్ఆర్ఆర్ కళాశాలలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ భాగ్యలక్ష్మి

ఓటు హక్కును ప్రాథమిక హక్కుగా భావించాలి

ఎస్ఆర్ఆర్ కళాశాలలో ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి

గుణదల, జనవరి 25(ఆంధ్రజ్యోతి): యువత ఓటు హక్కును ప్రాథమిక హక్కుగా భావించాలని, ఓటు హక్కును నిర్లక్ష్యం చేయడం సమాజంలో అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందని ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవం ఎస్ఆర్ఆర్ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఓటు హక్కును పొందడం, సద్వినియోగం చేసుకోవడం కూడా బాధ్యతగా భావించాలని కోరారు. ఓటును అమ్ముకోవడం అంటే అంతకంటే మరొనీచం ఉండదన్నారు. 18 సంవత్సరాల వయస్సుగల ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలన్నారు. అనంతరం యువత చేత ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటాం.. ఓటు హక్కును దుర్వినియోగం చేయం అని ప్రతిజ్ఞ చేయించారు.

అవగాహన ర్యాలీ..

పటమట : జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ స్టెల్లా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు శనివారం బెంజ్ సర్కిల్ సర్వీసు రోడ్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ లీనా క్వాడ్రస్, డాక్టర్ సిస్టర్ రేక, ఉన్నం స్వప్న, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

మొగల్రాజపురం : ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని అందుకు మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి రాజ్యాంగం ప్రజలకు ఓటు హక్కు కల్పించిందని సోషల్ యాక్టివిస్టు జి.వందన అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జనశిక్షణాసంస్థాన్ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వేయడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ మాట్లాడుతూ దేశాభివృద్ధికి, సామాజిక మార్పులు రావడానికి మంచి ప్రభుత్వాన్ని ఎంచుకునే అవకాశం ఓటరు మాత్రమే ఉందన్నారు.

ఆంధ్ర లయోలా కళాశాలలో..

భారతీనగర్ : ఆంధ్రలయోలా కళాశాలలో రాజకీయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మీఓటు-మీహక్కు అనే అంశంపై ప్రత్యేక సదస్సు శనివారం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ: విద్యార్థులకు ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఓటు మన ప్రాథమిక హక్కు అన్నారు. ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటనారాయణ, అర్బన్ కమ్యూనిటీ డెవలపమెంట్ ఆఫీసర్ డాక్టర్ మొవ్వాశ్రీనివాస రెడ్డి, విభాగాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

త్రిశక్తిపీఠంలో 3 నుంచి విశేష కార్యక్రమాలు

కృష్ణలంక, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మాఘమాసం శుద్ధ సప్తమి 30 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు త్రిశక్తి పీఠంలోని కాళీమాత, రాజశ్యామలా దేవిగా భక్తులకు దర్శనమిస్తారని ఆలయ కమిటీ కార్యదర్శి కొప్పురావూరి జగదీష్ కుమార్, ఆధ్యాత్మిక సలహాదారు భారతుల విజయ్‌కిరణ్ తెలిపారు. త్రిశక్తి పీఠంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు తగిన రుసుం చెల్లించి రసీదుపొంది కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ఏపీ ఇమేజ్‌ను నిలబెట్టిన చంద్రబాబు

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ప్రభుత్వాసుపత్రి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను సీఎం చంద్రబాబు నిలబెట్టారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 6వ డివిజన్‌లో రూ.8 లక్షలతో మారుతీనగర్ రవీంద్ర భారతి స్కూల్ పక్కన సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనతో ఏపీ బ్రాండ్ ఇమేజ్ పాడైందన్నారు. దావోస్ పర్యటనలో చంద్రబాబు దాన్ని సరి చేశారన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు పడాల గంగాధర్, పల్లె దుర్గాప్రసాద్, బీజేపీ నాయకులు పిట్టల గోవిందు, దాసరి గాబ్రియేలు, పునుగుపాటి పురుషోత్తమ్, వడ్డేపల్లి కేశవ్, మచ్చి రామా నాయుడు, షేక్ బాషా, పడాల వాసు, మొకర రామారావు, షేక్ షకీల పాల్గొన్నారు.

చట్టాలను గౌరవించేంది టీడీపీనే..

మొగల్రాజపురం : చట్టాలను గౌరవించే పార్టీ తెలుగుదేశం మాత్రమేనని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఏడో డివిజన్‌లో గుమ్మడి గురుప్రసాద్, ముత్తినేని రవీంద్రనాథ్ శనివారం జీవితకాల సభ్యత్వాలను తీసుకున్న కార్యక్రమం నిర్వహించారు. సాధారణ సభ్యత్వాలతో పాటు జీవిత కాల సభ్యత్వాలను తీసుకున్న వారు పెరుగుతున్నారంటే వారికి టీడీపీ మీద ఉన్న అభిమానమన్నారు. తూర్పునియోజకవర్గంలో 40వేల మంది సభ్యత్వం తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో పడాల గంగాధర్, గద్దె రమేష్ పాల్గొన్నారు.

ప్రసాదంపాడులో ఉచిత వైద్యశిబిరం



గుణదల: పేదలు ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థిక వృద్ధి సాధ్యమని ఫస్ట్ మెస్సియ ఫెలోషిప్ చర్చి కార్య నిర్వాహకులు డాక్టర్ సజ్జా ప్రసాదరావు తెలిపారు. ప్రసాదంపాడులోని ఎస్ఈఆర్ సెంటర్‌లో ఫస్ట్ మెస్సియ ఫెలోషిప్ చర్చి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆరు వందల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. తమ సంస్థ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తుందన్నారు. డాక్టర్ రమేష్ హాస్పటల్, ఊపిరి హాస్పటల్, కృష్ణసాయి డెంటల్, వాసన్ ఐ కేర్ హాస్పటల్స్ రోగులను పరీక్షించారు.

సెపక్ తక్రాలో క్వార్టర్స్‌కు రాష్ట్ర బాలబాలికల జట్లు

లబ్బీపేట, స్పోర్ట్స్: పటమటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అండర్-14 బాలబాలికల సెపక్ తక్రా పోటీల్లో రాష్ట్ర బాల బాలికల జట్లు క్వార్టర్స్‌కు చేరుకున్నాయి. రెండు రోజుల నుంచి 12రాష్ట్రాల జట్లు నాలుగు గ్రూపులుగా పోటీపడగా ప్రతిభకనబరిచిన జట్లు క్వార్టర్స్‌కు చేరాయి. ఏపీతోపాటు మణిపూర్, తమిళనాడు, తెలంగాణ, బీహార్, ఢిల్లీ, గుజరాత్ జట్లు నాకౌట్ దశలకు చేరుకున్నాయి. క్వార్టర్స్‌తో పాటు సెమీఫైనల్స్ పోటీలు ఆదివారం జరుగనున్నాయి. ఏపీ ఆడిన రెండు మ్యాచ్‌లలో ఘనవిజయం సాధించి తదుపది రౌండుకు అర్హత సాధించాయి.

6న హలో బీసీ.. చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

గుణదల, జనవరి 25(ఆంధ్రజ్యోతి): బీసీ హక్కుల సాధనకై ఫిబ్రవరి 6న నిర్వహించనున్న హలో బీసీ.. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కదలి రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోను దుర్గా నరేష్ తెలిపారు. వెటర్నరీ కాలనీలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీసీల సమస్యలపై ఐదు దశాబ్దాలుగా పోరాడుతున్న జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు ఢిల్లీలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో 26 రాష్ట్రాలకు సంబంధించిన పలు పార్టీల ఎంపీలు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రంగం విక్రమ్, చింత శ్రీను, పెంట సాయికిరణ్, పోతిన వరప్రకాష్, పొట్నూరి దుర్గాప్రసాద్, గడ్డం బాజి తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధతో మానవ మేధస్సు పోటీ పడాలి

మొగల్రాజపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : రేపటి తరాన్ని శాశించే కృత్రిమ మేధస్సుతో మానవ మేధస్సు పోటీ పడక తప్పని అని వార్యపరిస్థితి వచ్చేసిందని వక్తలు అన్నారు. పీబీసిద్ధార్థ కళాశాల సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్, డేటా సైన్స్ అండ్ ఏఐ విభాగం సం యుక్తగా కళాశాల వెబ్‌నార్ హాలులో శనివారం వర్కుషాపు నిర్వహించింది. కార్యక్రమంలో ఏఐ విస్తృత మవుతున్న ఈ రోజుల్లో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ కళాశాలలకు చెందిన 160 మంది విద్యార్థులు 60 బృందాలుగా ఏర్పడి నిర్దేశించిన టాస్కులను ల్యాపీల మీద చేయడానికి పోటీలు పడ్డారు. ఉత్తమ ప్రతిభ చూపిన జట్టు మొదటి స్థానం వచ్చిన జట్టుకు రూ. 10వేలు, రెండో జట్టుకు రూ.8 వేలు నగదు బహుమతి అందించారు. అమిర్తా (మూకే)ల్యాబ్ కు చెందిన చక్కా గుణశేఖర్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ రాజేష్ జ్యోతి వెలిగించారు. సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీ సీఈవో క్రాంతికుమార్, గ్లోబల్ డిగ్రీస్ సంస్థ మార్కెటింగ్ హెడ్ జి.శ్రీనివాసరావు ప్రశంసా పత్రాలు అందించారు.



సదస్సులో మాట్లాడుతున్న
పీబీ సిద్ధార్థ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్

పేద విద్యార్థులకు ఆర్థికసాయం

భారతీనగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తోటి మనిషికి సహాయం అందించి నప్పుడే మానవత్వానికి అర్థం ఉంటుందని డాక్టర్ కె.ఎస్.ఎన్.ప్రసాద్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కిలారు స్వప్న, మాంటిస్సోరి ఓల్డ్ స్టూడెంట్స్ చారి టబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని రంగప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ కాలనీలోని మలినేని నాగేశ్వరరావు లైబ్రరీ హాల్‌లో శనివారం 96మంది పేద విద్యార్థులకు 11 లక్షల60వేలు రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈచ్ వన్ హెల్ప్ వన్ అనే ఆశయంలో డాక్టర్ కె.ఎస్.ఎన్ ప్రసాద్ 2004లో 1కోటి 25లక్షల రూపాయలతో డాక్టర్ కెఎస్ఎన్ ప్రసాద్ ఫౌండేషన్ ప్రారంభించారన్నారు. ప్రతి ఏటా జనవరి 25న ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, మెడికల్ కోర్సుల అత్యధిక ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సెక్రటరీ డాక్టర్ జాస్తి విజయ కృష్ణ, డాక్టర్ ప్రపుల్ కుమార్, మాంటిస్సోరి ఫౌండేషన్ సెక్రటరీ టి.రాఘవ ప్రసాద్, డాక్టర్ కె.ఎస్.ఎన్.ప్రసాద్, సి.హెచ్.రమేష్, జేజీ.ప్రసాద్, కిషోర్ పాల్గొన్నారు.

నిజాయితీకి మారుపేరు భారతరత్న కర్పూరి ఠాకూర్

గవర్నర్‌పేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): నిజాయితీ, నిరాడంబరతతో జీవించిన నాయకుల్లో భారతరత్న కర్పూరి ఠాకూర్ ఒకరని ఎమ్మెల్సీ దువ్వూరి రామారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం విజయవాడ బుక్ ఎగ్జిబిషన్ గ్రంథాలయ మందిరంలో కర్పూరి ఠాకూర్ శత జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాజకీయాలతో నిమిత్తం లేకుండా వెనుక బడిన తరగతుల ప్రజలు ఐక్యంగా బీసీల్లో ఉన్న వెనుకబాటు తనాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. సాహిత్య వేత్త, విమర్శకులు గుంటూరు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ కర్పూరి ఠాకూర్ అగ్రవర్ణాలతోనే కాకుండా బీసీలలోని అగ్రవర్ణం భావజాలం కలిగిన వారితో కూడా పోరాడాల్సి వచ్చిందన్నారు. బీసీల్లో అత్యంత వెనుకబడిన వారు కూడా అధికారం పొందగలిగినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి బి.రామారావు మాట్లాడుతూ నేటితరం బీసీ నాయకులు, యువకులు కర్పూరి ఠాకూర్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఇ. మీరాప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు, ఎం. ప్రభాకర్, అన్నవరపు బ్రహ్మయ్య, సిహెచ్‌వీ సత్యనారాయణ, కొలనుకొండ శివాజీ, నమ్మి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ఠాకూర్‌పై వచ్చిన వ్యాసాల సంపుటిని ఆవిష్కరిస్తున్న బీసీ సంఘ నేతలు



అవగాహన ర్యాలీలో పాల్గొన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

రోడ్డు భద్రతపై అవగాహన

పటమట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బెంజ్‌సర్కిల్, రవాణాశాఖ కార్యాలయం, మహానాడు రోడ్డులో కర పత్రాలను పంపిణీ చేశారు. ఆటోనగర్‌లో బుర్రకథ ద్వారా అవగాహన కల్పించారు. అధ్యక్షుడు నాగమోతు రాజ, ఉపాధ్యక్షుడు కె.వి.ఎస్ చలపతిరావు, కె.సత్యనారాయణ రాజు, పొట్లూరి చంద్రశేఖర్, కోనేరు వెంకట రమేష్, చెన్నుపాటి వజీర్, తుమ్మల లక్ష్మణ స్వామి, సూరపనేని సురేష్, అడుసుమిల్లి సదాశివరావు పాల్గొన్నారు.

సైబర్ భద్రతపై అవగాహన ఉండాలి

వన్‌టౌన్,జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని హైకోర్టు న్యాయవాది, న్యాయ సలహాదారు. వాసవ్య మహిళా మండలి కార్యనిర్వాహక బోర్డు సభ్యురాలు పొలిశెట్టి సుభాషిణి అన్నారు. పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ కళాశాలలో డేటా సైన్స్ విభాగం, ఉమెన్ ఆఫ్ వర్త్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డిజిటల్ యుగంలో సైబర్ భద్రత అంశంపై శనివారం జరిగిన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. డిజిటల్ మోసాలపై తన అనుభవాలను తెలియజేశారు. డేటా గోప్యత, ఆన్‌లైన్ ముప్పులను ఎదుర్కొనడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శరవణ కుమార్, డిపార్ట్‌మెంట్ హెడ్ అక్బర్, కళాశాల సెక్రటరీ చిట్టా అమర్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	140,149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.4.90

బెల్లం ఊట ధ్వంసం

తిరువూరు : స్థానిక ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో తిరువూరు, విస్సన్నపేట మండలాల్లో ఎక్సైజ్ సిబ్బంది శనివారం దాడులు నిర్వహించారు. మండలంలోని మల్లేల ఎస్‌ఎస్సీ కాల్వ సమీపంలో 400 లీటర్ల బెల్లం ఊట, విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి తండ 150 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు.



నిమ్రాలో ఘనంగా ప్రోస్థోడెంటిస్ట్ డే

ఇబ్రహీంపట్నం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : నిమ్రా దంత వైద్య కళాశాలలో అంతర్జాతీయ ప్రోస్థోడెంటిస్ట్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 5 వరకు దంత వ్యాధిగ్రస్థులకు పూర్తిగా తీసి పెట్టుకునే పల్ల సెట్ చికిత్సపై 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సాహిత్యరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వోడీ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పద్మిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

జి.కొండూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వెలగలేరులోని శ్రీచనమోలు పకీర్రాయుడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 2024 టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 29 మంది విద్యార్థులకు చనమోలు లక్ష్మీకాంతమ్మ - వెంకట్రామయ్య మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వాహకులు చనమోలు అమరలింగేశ్వరరావు వారి సోదరులు రూ.1.75 లక్షల ప్రోత్సాహక బహుమతులను శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో చనమోలు అనిల్ కుమార్ (బాబ్జి), చనమోలు శ్రీధర్, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో ఓటరు దినోత్సవం



వత్సవాయిలో...



విస్సన్నపేట జడ్పీ హైస్కూల్లో సీనియర్ సిటిజన్స్‌కు సత్కారం

ఓటు వజ్రాయుధం

- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం
- ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీలు
- సీనియర్ సిటిజన్లకు సత్కారం

రెడ్డిగూడెం / మైలవరం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్‌ను తహసీల్దార్ జె.సుశీలాదేవి, టీడీపీ నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, కేసుబాబు, తదితరులు ఘనంగా సత్కరించారు. ● మైలవరం ఎల్బీఆర్సీ ఈలో, ఎల్ హెచ్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, ఇళ్ల రవి, తహసీల్దార్ అబ్దుల్ దరియా, మోతీయా పాల్గొన్నారు.

విస్సన్నపేట/ కంచికచర్ల/ వీరులపాడు : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం విస్సన్నపేట మండల వ్యాప్తంగా పలు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే ర్యాలీ చేశారు. విస్సన్నపేట, తెల్లదేవరపల్లి, నర్సాపురంలో సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌భాస్కర్, ఆర్.ఐ సుజాతలు పాల్గొన్నారు. ● వీరులపాడు మండలంలో అల్లూరు, జుజ్జూరు, వీరులపాడు, చౌటపల్లి గ్రామాల్లో సీనియర్ సిటిజన్స్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ హుసేన్, టీడీపీ నాయకులు గురజాల అజయ్‌కుమార్, వట్టికొండ చంద్రమోహన్, శివ, మల్లికార్జునరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ● కంచికచర్ల మండలం పేరకలపాడులో సీనియర్ సిటిజన్స్‌ను సర్పంచ్ మన్నె సాత్విక ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రామారావు, బీఎల్‌వో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

తిరువూరు : మండలంలోని ఆంజనేయపురంలో ఓటరు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మా మిడి కుటుంబరావు, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, బీఎల్‌వో, అభిషేక్, టీచర్ కృష్ణకుమారి పాల్గొన్నారు. **వత్సవాయి :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వత్సవాయి తహసీల్దార్ ప్రభుకుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ, మానవహారం, ర్యాలీలు నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలో ఓటర్ దినోత్సవం సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో భావి ఓటర్లకు అవగాహన సదస్సు, సీనియర్ సిటిజన్లకు సన్మానం, పట్టణంలో ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ మండల ప్రత్యేక అధికారి మహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి. తహసీల్దార్ మనోహర్, వీఆర్వోలు, డీటీ, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేటరూరల్ :** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండలంలోని చిల్లకల్లులో పలువురు సీనియర్ సిటిజన్స్‌ను సత్కరించారు. పలు పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శివాజీ, వీఆర్వో హుసేన్, తదితరులు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** మండలంలోని అనిగండ్లపాడులో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



అనిగండ్లపాడులో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

సీనియర్ ఓటర్లను టీడీపీ నాయకుడు అత్తులూరి అచ్యుతరావు, సర్పంచ్ బి.జ్యోతి, పొందూరి విజయలక్ష్మి ఘనంగా సత్కరించారు. **గంపలగూడెం :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాల, పెనుగొలను గ్రంథాలయంలో ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని సీనియర్ సిటిజన్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట పుల్లమ్మ, ఏడుకొండలు, నరసింహారావు, గ్రంథాలయాధికారిణి శ్రీలత పాల్గొన్నారు. **నందిగామ రూరల్ :** మండలంలోని ఆయా గ్రామాలలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అడవిరావులపాడు గ్రామంలో ఎంపీపీ ఆకుల హనుమంతరావు ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించి సీనియర్ సిటిజన్స్‌ను ఘనంగా సత్కరించారు. మండలంలోని చందాపురం, జొన్నలగడ్డ, తొర్రగుడిపాడు, ఐతవరంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించి సీనియర్ సిటిజన్స్‌ను సత్కరించారు.



బహుమతులు అందజేస్తున్న జంపాల సీతారామయ్య, తదితరులు

ఆటల పోటీల విజేతలకు బహుమతులు

మైలవరంరూరల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చంద్రగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురు,శుక్రవారాలలో ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే వసంత సంయుక్త ఆధ్వర్యంలో వసంత, జనసేన యూత్ సౌజన్యంతో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను టీడీపీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య శుక్రవారం రాత్రి అందజేశారు. రెండు రోజులపాటు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలిచిన వారికి నిర్వాహకులు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మోర్ల రోశాలు, గోపాలస్వామి, లీలాప్రసాద్, మైలవరం సీఐ చంద్రశేఖర్, ఎస్సై సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

వత్సవాయి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మిర్చి పంట క్వింటాల్‌కు రూ.20 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని జిల్లా వైసీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ డిమాండ్ చేశారు. శనివారం మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు, జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగేశ్వరరావు, రైతులతో కలిసి మక్కపేటలోని మిర్చి పంటలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వేల్పుల రవికుమార్, కనగాల రమేష్, బి.నరసింహారావు, ఎంపీపీ రమాదేవి పాల్గొన్నారు.

ఎల్బీఆర్సీఈలో ఘనంగా లక్ష్య - 2కె25

మైలవరం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఎల్బీఆర్సీఈలో 18.వ సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవం లక్ష్య 2కె25ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి, సుంకర రాజేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాలికా చట్టాలు వివరిస్తున్న తిరువూరు న్యాయాధికారి సింధూర

బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

తిరువూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బాలికలు ఆత్మరక్షణకు అవసరం అయిన విధంగా తర్ఫీదు అవుతునే, వారి సంరక్షణకై ఏర్పాడ్డ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తిరువూరు న్యాయాధికారి ఎ.సింధూర అన్నారు. శనివారం స్థానిక జడ్పీబాలిక ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఏపీపీ ఎస్‌కె.బడేమియా, ఏజీపీ రాము, న్యాయవాదులు మేకల నాగేంద్ర ప్రసాదు, రాజవరపు శ్రీనివాసరావు, కొత్తపల్లి ఆనంద్‌స్వరూప్, స్కూల్ హెచ్‌ఎం, పిఎస్ఎన్‌రాజులు పలు అంశాలు విద్యార్థునులకు వివరించారు.

కరపత్రాల విడుదల



జగ్గయ్యపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీసీ సంఘం ఆధ్వర్యంలో ఓబీసీ డిమాండ్ల సాధనకు విజయవాడలో ఏర్పాటు చేసిన కుల సంఘాల సమావేశం ఆహ్వానపత్రికలను శనివారం జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను చేతుల మీదగా విడుదల చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కొలగాని రాము, రిటైర్డ్ ఏఎస్సై శంకర్, ఆవుల భవాని, పి.బాలకోటి, నరేష్, న్యాయవాది రాము, కోసూరి ప్రహ్లాద్‌లు పాల్గొన్నారు.

నో హెల్మెట్-నో ఎంట్రీ స్పెషల్ డ్రైవ్

జగ్గయ్యపేట, జనవరి 25 (ఆంధ్ర జ్యోతి): జగ్గయ్యపేట పట్టణ పోలీసులు సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో శనివారం కోదాడ రోడ్డులో నో హెల్మెట్- నో ఎంట్రీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా పట్టణంలోకి వాహనాలపై వస్తున్న వారిని వెనక్కి పంపారు. హెల్మెట్ ధరించి ప్రయాణించే వారిని గులాబీపూలు ఇచ్చి స్వాగతం పలికారు. **పెనుగంచిప్రోలు :** పెనుగంచిప్రోలులోని పోలీసుస్టేషన్ సెంటర్‌లో నో హెల్మెట్ నో ఎంట్రీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అర్జున హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే జరిగే నష్టాలు, ప్రమాదాలు గురించి వాహనదారులకు అవగాహన కల్పించారు.

లింగగూడెంలో చోరీ

పెనుగంచిప్రోలు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగగూడెంలో గొట్టిపాళ్ల చిన్న వీరయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి బీరువాలో ఉన్న రూ.1.40 లక్షలు అపహరించుకుపోయినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. లింగగూడెం గ్రామానికి చెందిన గొట్టిపాళ్ల చిన్న వీరయ్య కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయం మండలంలోని ఒక గ్రామానికి వారి బంధువుల ఇంటి వద్ద జరిగే కార్యక్రమానికి వెళ్లారు. తిరిగి శుక్రవారం సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా బీరువాలోని డబ్బులు కోసం చూడగా, అందులో దాచుకున్న లక్షా 48 వేలు అపహరణకు గురైనట్లు గుర్తించారు. బీరువా తాళాలను ఇంట్లోని గూట్లో దాచుకుని వెళ్లారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో శనివారం ఉదయం పోలీసులు వచ్చి తనిఖీలు నిర్వహించారు.



అవార్డు అందుకుంటున్న ఆర్డీవో బాలకృష్ణ, తహసీల్దార్ లక్ష్మీకల్యాణి

నందిగామ ఆర్డీవో బాలకృష్ణకు పురస్కారం

నందిగామ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఉత్తమ ఓటరు నమోదు అధికారి(ఈఆర్‌ఓ)గా నందిగామ ఆర్డీవో కె బాలకృష్ణ రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాన్ని అందుకున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు నమోదు ప్రక్రియలో ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పురస్కారం అందజేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి విజయానంద్ చేతుల మీదగా ఆయన పురస్కారం అందుకున్నారు.

విస్సన్నపేట : 2024 ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను విస్సన్నపేట తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి జిల్లా ఉత్తమ ఏఈ ఆర్వోగా అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును శనివారం విజయవాడలోని తుమ్మపల్లి కళాక్షేత్రంలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు.

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌కు సత్కారం



నందిగామ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుండ్ల కోటేశ్వరరావును ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెఎంఎస్ రాజు, జిల్లా అధ్యక్షుడు బీరం వెంకటరమణ, ఉపాధ్యక్షుడు మస్తాన్‌వలిల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

రాజ్యాంగంపై దాడులు తగదు : బొర్రా కిరణ్



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బొర్రా కిరణ్

కంచికచర్ల రూరల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగంపై దాడిగానే అభివర్ణించి మంత్రి వర్గం నుంచి ఆయన్ని బర్తరఫ్ చేయాలని డీసీసీ అధ్యక్షుడు బొర్రా కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం కంచికచర్ల పట్టణంలో రాజ్యాంగ ప్రకటన కర పత్రాలను ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మందా వజ్రయ్య, పోతురాజు ఏసుదాసు, గొంది సురేష్, గింజుపల్లి అనిల్, రవిబాబు, సూదుల పూర్ణ, నారిశెట్టి శ్రీనివాసరావు, అక్కల ప్రసాద్ పాల్గొన్నారు.

వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి



తిరువూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా రోడ్డుభద్రతా నిబంధనలు పాటించాలని విజయవాడ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వి.శివరామగౌడ్ తెలిపారు. శనివారం స్థానిక శ్రీవాహిని ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్‌ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, రహదారి భద్రత మాసోత్సవాలు ముగింపు సదస్సులో ఆయన పాల్గొన్నారు.



బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.490

సైబర్ భద్రతపై అవగాహన ఉండాలి

వన్‌టౌన్,జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని హైకోర్టు న్యాయవాది, న్యాయ సలహాదారు. వాసవ్య మహిళా మండలి కార్యనిర్వాహక బోర్డు సభ్యురాలు పొలిశెట్టి సుభాషిణి అన్నారు. పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ కళాశాలలో డేటా సైన్స్ విభాగం, ఉమెన్ ఆఫ్ వర్డ్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డిజిటల్ యుగంలో సైబర్ భద్రత అంశంపై శనివారం జరిగిన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. డిజిటల్ మోసాలపై తన అనుభవాలను తెలియజేశారు. డేటా గోప్యత, ఆన్‌లైన్ ముప్పులను ఎదుర్కొనడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శరవణ కుమార్, డిపార్ట్‌మెంట్ హెడ్ అక్బర్, కళాశాల సెక్రటరీ చిట్టా అమర్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.


23వ డివిజన్‌లో టీడీపీ అవగాహన ర్యాలీ


చిత్తరంజన్‌శాఖా గ్రంథాలయంలో ప్రతిజ్ఞ


కేబీఎన్ కళాశాలలో సీనియర్ సిటిజన్‌కు సత్కారం

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

గవర్నర్‌పేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు ఓటు ఆయుధమని వీఎంసీ టీడీపీ ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం 23వ డివిజన్ సూర్యారావుపేటలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు జరిగింది. ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు టీడీపీ కార్యాలయం నుంచి డోర్నకల్ రోడ్డు, నక్కలరోడ్డు, కాళేశ్వరరావు రోడ్డు ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. బోండా రవితేజ ర్యాలీని ప్రారంభించారు.

ఠాగూర్ గ్రంథాలయంలో...

ఎంజీ రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఓటు సద్వినియోగంపై విద్యార్థులు, పాఠకులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓటు ప్రాధాన్యత గురించి పలువురు వివరించారు. పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యనారాయణపురం: ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైన అహింసా సాధనం అని గ్రంథాలధికారి సంపత్‌కుమార్ అన్నారు. సత్యనారాయణపురం చిత్తరంజన్‌శాఖా గ్రంథాలయంలో గ్రంథాల సిబ్బంది, పాఠకులు ప్రతిజ్ఞ చేశారు. సంపత్ కుమార్ మాట్లాడుతూ బ్యాలెట్ బుల్లెట్ కంటే బలమైనదన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. యువతకు జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందనేశారు.

వన్‌టౌన్: ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాల ఏర్పాటుకు ఓటు ప్రధానమని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. కాలేజీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఓటు వేయడం భారంగా కాకుండా బాధ్యతగా గుర్తించాలన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలన అధికారి వి.నారాయణరావు మాట్లాడుతూ, ఓటు వేయకపోవడం వల్ల కలిగే నష్టాలకు తిరిగి ఓటరు, ప్రజలే, బాధ్యులవుతారన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్.సాంబశివరావ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లను సత్కరించారు. ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

విద్యాధరపురం: 40, 41, 42 డివిజన్ల సచివాలయాల పరిధిలో సర్ ఆర్థర్ కాటన్ పబ్లిక్ స్కూల్‌లో ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. 40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పి వెంకటసుబ్బయ్య, 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రామయ్య విద్యార్థులకు ఓటు హక్కు అవశ్యకతగురించి అవగాహన కల్పించారు. సీనియర్ సిటిజన్లు జి.కొండయ్య, ఓబుల్‌రెడ్డి, తిరుపతయ్యను సత్కరించారు.

పేద విద్యార్థులకు ఆర్థికసాయం

భారతీనగర్: తోటి మనిషికి సహాయం అందించి నప్పుడే మానవత్వానికి అర్థం ఉంటుందని డాక్టర్ కె.ఎస్.ఎన్.ప్రసాద్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కిలారు స్వప్న, మాంటిస్సోరి ఓల్డ్ స్టూడెంట్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని రంగ ప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ కాలనీలోని మలినేని నాగేశ్వర రావు లైబ్రరీ హాల్‌లో శనివారం 96మంది పేద విద్యార్థులకు 11 లక్షల60వేలు రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు.


రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

ఉడా కాలనీలో రూ.86 లక్షలతో బీటీ రోడ్లు

పాయకాపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పాయకాపురం ఉడా కాలనీలో రోడ్లు అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. కాలనీలో రూ. 86 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్ల పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో ప్రతి రోడ్డును అభివృద్ధి చేస్తామని, శివారు ప్రాంతాల్లో రోడ్లు లేని ప్రాంతాలను గుర్తించి కొత్త రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఇటీవల వరదల కారణంగా వివిధ కాలనీల్లో ధ్వంసమైన రోడ్లను గుర్తించి అభివృద్ధి చేసేందుకు అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ, లబ్బా దుర్గా, పైడి తులసి, బత్తుల కొండ, గణేష్, రవి, శ్రీను, వైకుంఠం, మోత్కూరి ఖాశీం, కోలా శ్రీను, పట్టిమ రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్యశిబిరం

అజిత్‌సింగ్‌నగర్ : ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు అన్నారు. డాక్టర్ కేర్ హోమియోపతి ఆసుపత్రి ఆధ్వర్యంలో 58వ డివిజన్‌లో శనివారం ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 400 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. జాన్‌వలి, బంగారునాయుడు, లూర్థురాజు, షేక్ పర్వీన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పలస్వామి క్వారీలో సీసీ రోడ్డు

విద్యాధరపురం: పశ్చిమ నియోజకవర్గం 44వ డివిజన్‌లో అప్పలస్వామి క్వారీలో రూ.18.5 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రోడ్లు, డ్రైన్ల వంటి మౌలిక సదుపాయాల మెరుగుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఏతి రామకృష్ణ, సచివాలయ కార్యదర్శి హర్షిత, కాంట్రాక్టర్ పద్మనాభ, గల్లా భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి వాసవీ మాత ఆత్మార్పణ కార్యక్రమాలు

వన్‌టౌన్,జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వాసవీమాతా ఆత్మార్పణ కార్యక్రమాలను సోమవారం నుంచి 31 వతేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వాసవీ ఫౌండేషన్ చైర్మన్ వీవీకే నరసింహారావు తెలిపారు. వన్‌టౌన్ పూజారి వీధిలోని లక్ష్మీనారాయణ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలిరోజు వాసవీమాత మూలమంత్ర హోమం, అష్టద్రవ్యాలతో లక్ష్మీగణపతి హోమం, 28న అష్టలక్ష్మి సహిత నారాయణ హోమం, 29న మృత్యుంజయపాశుపత హోమం,నవ గ్రహ హోమం, అపమృత్యు నివారణ, వ్రతాలను నిర్వహిస్తారన్నారు. 30న అమ్మవారికి తిరుప్పావడ, సారె సమర్పణ, 31న కన్యలతో కలశాల ఊరేగింపు, అభిషేకాలు, కుంకుమార్చనలు, మోక్షగుండ సందర్శన హోమం,పుష్పార్చనలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కరపత్రాలను ఆవిష్కరించారు. కొణిజేటి రమేష్, కేఎల్‌వీ సతీష్, కోటదుర్గా ప్రసాద్, నంబూరు ప్రదీప్‌కుమార్, పొలిశెట్టి లక్ష్మీనారాయణ, సీఎల్‌అరుణకుమార్, వల్లంభొట్ల శివప్రసాద్, సింహాద్రి వేణుగోపాల్, కొల్లా అనిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

6న హలో బీసీ.. చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

గుణదల, జనవరి 25(ఆంధ్రజ్యోతి): బీసీ హక్కుల సాధనకై ఫిబ్రవరి 6న నిర్వహించనున్న హలో బీసీ.. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కదలి రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోను దుర్గా నరేష్ తెలిపారు. వెటర్నరీ కాలనీలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీసీల సమస్యలపై ఐదు దశాబ్దాలుగా పోరాడుతున్న జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు ఢిల్లీలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో 26 రాష్ట్రాలకు సంబంధించిన పలు పార్టీల ఎంపీలు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రంగం విక్రమ్, చింత శ్రీను, పెంట సాయికిరణ్, పోతిన వరప్రకాష్, పొట్నూరి దుర్గాప్రసాద్, గడ్డం బాజి తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధతో మానవ మేధస్సు పోటీ పడాలి


సదస్సులో మాట్లాడుతున్న పీబీ సిద్ధార్థ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్

మొగల్రాజపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : రేపటి తరాన్ని శాశించే కృత్రిమ మేధస్సుతో మానవ మేధస్సు పోటీ పడక తప్పని అని వార్యపరిస్థితి వచ్చేసిందని వక్తలు అన్నారు. పీబీసిద్ధార్థ కళాశాల సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్, డేటా సైన్స్ అండ్ ఏఐ విభాగం సం యుక్తగా కళాశాల వెబ్‌నార్ హాలులో శనివారం వర్కుషాపు నిర్వహించింది. కార్యక్రమంలో ఏఐ విస్తృత మవుతున్న ఈ రోజుల్లో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ కళాశాలలకు చెందిన 160 మంది విద్యార్థులు 60 బృందాలుగా ఏర్పడి నిర్దేశించిన టాస్కులను ల్యాపీల మీద చేయడానికి పోటీలు పడ్డారు. ఉత్తమ ప్రతిభ చూపిన జట్టు మొదటి స్థానం వచ్చిన జట్టుకు రూ. 10వేలు, రెండో జట్టుకు రూ.8 వేలు నగదు బహుమతి అందించారు. అమిర్దా (మూకే)ల్యాబ్ కు చెందిన చక్కా గుణశేఖర్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ రాజేష్ జ్యోతి వెలిగించారు. సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీ సీఈవో క్రాంతికుమార్, గ్లోబల్ డిగ్రీస్ సంస్థ మార్కెటింగ్ హెడ్ జి.శ్రీనివాసరావు ప్రశంసా పత్రాలు అందించారు.

నిజాయితీకి మారుపేరు భారతరత్న కర్పూరి ఠాకూర్


ఠాకూర్‌పై వచ్చిన వ్యాసాల సంపుటిని ఆవిష్కరిస్తున్న బీసీ సంఘ నేతలు

గవర్నర్‌పేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): నిజాయితీ, నిరాడంబరతతో జీవించిన నాయకుల్లో భారతరత్న కర్పూరి ఠాకూర్ ఒకరని ఎమ్మెల్సీ దువ్వూరి రామారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం విజయవాడ బుక్ ఎగ్జిబిషన్ గ్రంథాలయ మందిరంలో కర్పూరి ఠాకూర్ శత జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాజకీయాలతో నిమిత్తం లేకుండా వెనుక బడిన తరగతుల ప్రజలు ఐక్యంగా బీసీల్లో ఉన్న వెనుకబాటు తనాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. సాహిత్య వేత్త, విమర్శకులు గుంటూరు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ కర్పూరి ఠాకూర్ అగ్రవర్ణాలతోనే కాకుండా బీసీలలోని అగ్రవర్ణం భావజాలం కలిగిన వారితో కూడా పోరాడాల్సి వచ్చిందన్నారు. బీసీల్లో అత్యంత వెనుకబడిన వారు కూడా అధికారం పొందగలిగినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి బి.రామారావు మాట్లాడుతూ నేటితరం బీసీ నాయకులు, యువకులు కర్పూరి ఠాకూర్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఇ. మీరాప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు, ఎం. ప్రభాకర్, అన్నవరపు బ్రహ్మయ్య, సిహెచ్‌వీ సత్యనారాయణ, కొలనుకొండ శివాజీ, నమ్మి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన



అవగాహన ర్యాలీలో పాల్గొన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

పటమట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బెంచ్‌సర్కిల్, రవాణాశాఖ కార్యాలయం, మహానాడు రోడ్డులో కర పత్రాలను పంపిణీ చేశారు. ఆటోనగర్‌లో బుర్రకథ ద్వారా అవగాహన కల్పించారు. అధ్యక్షుడు నాగమోతు రాజ, ఉపాధ్యక్షుడు కె.వి.ఎస్ చలపతిరావు, కె.సత్యనారాయణ రాజు, పొట్లూరి చంద్రశేఖర్, కోనేరు వెంకట రమేష్, చెన్నుపాటి వజీర్, తుమ్మల లక్ష్మణ స్వామి, సూరపనేని సురేష్, అడుసుమిల్లి సదాశివరావు పాల్గొన్నారు.

సెపక్ తక్రాలో క్వార్టర్స్‌కు రాష్ట్ర బాలబాలికల జట్లు

లబ్బీపేట, స్పోర్ట్స్: పటమటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అండర్-14 బాలబాలికల సెపక్ తక్రా పోటీల్లో రారష్ర బాల బాలికల జట్లు క్వార్టర్స్‌కు చేరుకున్నాయి. రెండు రోజుల నుంచి 12రాష్ట్రాల జట్లు నాలుగు గ్రూపులుగా పోటీపడగా ప్రతిభకనబరిచిన జట్లు క్వార్టర్స్‌కు చేరాయి. ఏపీతోపాటు మణిపూర్, తమిళనాడు, తెలంగాణ, బీహర్, ఢిల్లీ, గుజ రాత్ జట్లు నాకౌట్ దశలకు చేరుకున్నాయి. క్వార్టర్స్‌తో పాటు సెమీఫైనల్స్ పోటీలు ఆదివారం జరుగనున్నాయి. ఏపీ ఆడిన రెండు మ్యాచ్‌లలో ఘనవిజయం సాధించి తదుపరి రౌండుకు అర్హత సాధించాయి.

సమాజానికి సోషల్ ఇంజినీర్స్ న్యాయవాదులే

విజయవాడ లీగల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా న్యాయవాదులతో కూడా పోలీసు వ్యవస్థ స్నేహభావంతో మెలగాలని బెజవాడ బార్ అధ్యక్షుడు కె.చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి, కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అరిగెల శివరాం ప్రసాద్ (రాజా) డీజీపీ ద్వారకా తిరుమలరావును కోరారు. ఆయన కార్యాలయంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా సమాజానికి సోషల్ ఇంజినీర్స్ అయిన న్యాయవాదుల సేవలను సమాజానికి ఉపయోగపడే విధంగా సమానత్వంతో శాంతిభద్రతలను చూడాలని డీజీపీకి విన్నవించారు.

అన్న క్యాంటీన్ల పరిశీలన

వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి)గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను శనివారం పరిశీలించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి అల్పాహారం అందుబాటు. నాణ్యతల గురించి ఆరా తీశారు. అనంతరంకొండప్రాంతంలో ఉన్న ఆసుపత్రిని ఆశా వర్కర్లతో కలిసి పరిశీలించారు.